

# బానీసు

మరాఠీమూలం: అన్నాభావ్ సాఠే
అనువాదం: కె. వి. రమణారెడ్డి

పంజరంలోని పిట్టలా తుర్రున ఎగిరి పోదా మని సోన్యా ఆత్మ ఆరాటపడుతున్నది. పారిపోతానే అనుకొండాం – అప్పుడు నావెంట పఠానువాణ్ణి పంపి, సాహుకారు నన్ను పట్టి, విలువునా ప్రాణాలు తీసేస్తారు. నా తోలు ఒలిపిస్తారు. రాక్షసుడు! ఏ అఘాయిత్యానికైనా పూనుకుంటాడు. అప్పుడు నే నేంచేద్దును? – ఊపిరి బిగబట్టి, తొంగిచూశాడు.

రాత్రి సగానికిపైగా గడిచింది. వెన్నెలలో చెట్టుచివ కదలక మెదలక పడివుంది. వెండివెన్నెల పొంగు చెట్ల తలలమీదికి వెంగలించి పురకలు పెడు తున్నది.

మామిడి, బనానా, చికూచెట్లూ, పూలపొదులూ. వీటి నడుమ సేట్ మానిక్జీగారి బంగళావుంది. రంగు రంగులపూల కమ్మటి వాసనతో గాలి బరు వెక్కింది. బంగళా దాపులోనే చీకిపోయి ఒక గుడిసె నిలవలేక నిలవలేక నిలిచివుంది. అక్కడ చీకట్లో లోతుపాతులు ఆలోచిస్తూ సోన్యా కూర్చుని వున్నాడు.

మానిక్జీగారి తాత నూటయాభై రూపాయలను వుదార బుద్ధితోయిచ్చి సోన్యా తాత వివాహానికి తోడ్పడి ఎంతకాలమయిందో యిప్పుడెవ్వరికీ గుర్తు లేదు. పెళ్ళైనాడు, తన కొట్టులో మిగిలిపోయిన చెడిపోయిన కల్లుకూడ పోయిందావంటు! సోనా తయీ మొత్తాన్ని తిరిగి చెల్లించలేక నే పోయాడు. ఇదే గుడిసెలో పెళ్ళి – బానిసీడుగా కన్నుమూశాడు.

పోతూపోతూ, అప్పు తీర్చేందుకు తన కుమారు డైన మాంక్యాను వదిలి వెళ్ళాడు. ఆటుపిమ్మట సేట్ మానిక్జీ యింకొకవంద ఖర్చుచేసి మాంక్యాను ఒక ఇంటివాణ్ణి చేశాడు. భార్యా – భర్తలిద్దరూ మానిక్జీగారి యింటిలోనే పనిచేసేవారు. జీవిత మంతా రెక్కలు విరిగేటట్లు కష్టించారుకాని అప్పు తీర్చలేక పోయారు. మాంక్యాకూడా యీ గుడిశె లోనే ప్రాణాలు వదిలాడు. యజమానిగారంటే యమదూతగా ఎంచేవాడు. కాబట్టి తన రెక్కల కష్టాన్ని గురించి నోరెత్తి ఒక్క మాటకూడా అనే వాడుకాదు. గుర్రానికి దాణాలందించడం, బర్రెలను మేపడం, పాలుపితకడం, పొలం దున్నటం, విత్తులల్లడం, కాపుకాయడం, కట్టెలు కొట్టడం-యిటువంటి పనులు శతాలక్ష చేసేవాడు.

ఏదైనా పనిలో మాంక్యా ఏ కొంచెం వెనక బడినా చాలు, గుడిసెలోకి దూరి, ఆలుమగలిద్దర్నీ కర్రతో కొట్టి, తన్ని, తొక్కి నానా బీభత్సంచేసే వాడు మానిక్జీ! కాని మాంక్యా పల్లెత్తి మాటకూడ అనేదిలేదు- పెళ్ళిచేయించిన మహారాజుకు తాను సేవకుడు- బానిసీడు.

సోన్యాకు ఎనిమిదేళ్ళు వచ్చింది లగాయితు, తల్లి దండ్రులతో కలిసి కష్టించ సాగాడు. ఆ రోజుల్లో జరిగిన విషయమొకటి అతనికింకా గుర్తు వుంది. అకస్మాత్తుగా మాంక్యా జ్వరపడ్డాడు. రెండురోజులు వళ్ళంతా పోటు. మూడవరోజు పెద్దమ్మవారు పొడసూపింది. మాంక్యా కదలలేక మాట్లాడలేక పోయాడు.

అతని తలగడవద్ద కూర్చుని సోన్యా, అతని తల్లీ, కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. తమకున్న ఒకే ఒక్క అండ కూలిపోయింది. మాంక్యా యమయాతన పాలయ్యాడు.

నాల్గవరోజున, బహుశా సగంరాత్రి అయి వుంటుంది. సోన్యా తల్లి దీపం వెలిగిస్తున్నది. తండ్రి తలగడ వద్ద కూర్చుని సోన్యా కుమిలి కుమిలి ఏడుస్తున్నాడు. ఇల్లంతా గప్చుగిపుగా వుంది. ఇంతలో బయటినుండి మానిక్జీ కంఠం విని పించింది. "ఏయ్ మాంక్యా. దొంగతొత్తుకొడకా! బయటికిరా" చీకటిలోకి తొంగిచూశాడు సోన్యా. తల్లి హడలిపోయింది. వణకసాగింది. "దొరా, ఆయనకు అమ్మోరుపోసింది."

మానిక్జీ గుడిశెలోకి దూరి వచ్చాడు. తాగి వున్నాడు. తూలుతున్నాడు. "రా, లేచి రారా అంటే ..?" అని అజ్ఞాపించాడు.

చేతులు రెండూ జోడించి, వీరసంగా, "అమ్మోరు పోసిందయ్యా.." అన్నాడు మాంక్యా.

మరి అప్పుడు... మానిక్జీ మాంక్యాను తన్న సాగడు. మరుక్షణంలో కాలితో చితకదొక్కు తున్నాడు.

మాంక్యా పెడబొబ్బలు పెట్టాడు. సోన్యా బిగ్గరగా ఏడ్చాడు. సాహుకారు కాళ్ళముందు సాగిల పడి, దయచూడమని సోన్యాతల్లి కాళ్ళావేళ్ళా పడు తున్నది.

కొట్టి కొట్టి సాహుకారు అలసిపోయాడు. పఠాను వాణ్ణి పిలిచి, కిరసనాయిలు లాంతరు తెమ్మన్నాడు. "చెప్పు. ఇవాళ ఎందుకు దున్న కాలకు పోలేదో చెప్పు." అన్నాడు.

"దొరా! అమ్మోరు పోసిందండి..."

సాహుకారు యింకా రెచ్చిపోయాడు. మాంక్యాను నేలమీద లాగుతూ, 'రా, వచ్చి పొలందున్నుపో ' అని ఆజ్ఞాపించాడు.

మాంక్యా లోపలికి వచ్చాడు. సోన్యాను దగ్గరకు తీసుకొని తలనిమిరి. వస్తానని భార్యకుచెప్పి. సాహుకారు వెంబడి పొలానికి వెళ్ళాడు. సోన్యా, సోన్యాతల్లీ మాంక్యాకోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. తెల్లవారింది. సేవకుడొకడువచ్చి. "మాంక్యా పొలంలో పడివున్నాడు. పోయి తెచ్చుకోండి " అన్నాడు.

తల్లీ, కొడుకూకలిసి వెళ్ళారు. మాంక్యా పడివున్నాడు. అతని మెడమీద కాడివుంది. చర్మం కొంత వూడిపోయింది. ప్రాణం పోయింది. సోన్యా తల్లికి మతితప్పింది. సోన్యాకూడా కుమిలి కుమిలి ఏడ్చాడు. ఆటు తర్వాత కొద్ది కాలానికి తల్లికూడ దాటుకొంది.

సోన్యా ఒంటరిగాడయ్యాడు. సాహుకారుకు కట్టెలుకొట్టి బతుకుతున్నాడు. ఇరవై ఏళ్ళువచ్చినై. తండ్రి తీర్చలేని అప్పుమూలాన సోన్యాకూడ బానిస.

అప్పుడప్పుడు గాలితెన్ను మార్చుకొనేటట్లు, అతని బ్రతుకుకూడ వేరొక తెన్ను పట్టింది. బండబారిన అతని మనసులోపల క్రొత్తవీ, భయంకొలిపేవీ ఆలోచనలు పుట్టి పెరుగసాగాయి. ఎనిమిది రోజుల క్రిందట, యజమాని సెలవు తీసుకొని, సోన్యా మహాలక్ష్మి యాత్రకు వెళ్ళివున్నాడు. దేవిని సమీపించి, సాగిలపడి "అమ్మా! సుఖమివ్వునాకు" అని కోరుకొన్నాడు. ఆపైన సంత అంతా చెడ తిరిగాడు. పాతబడిపోయిన షర్టు తొడుక్కొని వున్నాడు. తలమీదటోపి పెట్టుకొన్నాడు. చిరుగులు పడినగుడ్డను మొలకుచుట్టుకొన్నాడు. ఇంతలో వార్లీలందరూ సమావేశమయిన చోటికిపోయి, వింతగా చూసి చతికిలబడి కూర్చున్నాడు

వార్లీలు మునిసీ మువతకా. అడావుగా అందరూ వచ్చి చేరి, ఉపన్యాసాలను వింటున్నారు. వాళ్ళ దగ్గర కూర్చున్నాడు సోన్యాకూడ.

సోన్యాముందు కూర్చున్నది కుషావార్లీ. కుషావార్లీ పక్కన అతని కూతురు మాధీ వుంది. ఇదే వింతగొలిపింది సోన్యాకు, ఏమంటే, పదహారేళ్ళు కూడా సరిగాలేదు. యీ పిల్ల మాధీ తనకు అంతా తెలిసిపోయినట్లు గంభీరంగా ముఖంపెట్టి వింటున్నదే! కిసాన్ సభ బాడ్జి పమిటమీద గుచ్చుకొని ఉంది. ఎవరినీ లెక్కించనట్లు ఠీకుగా కూర్చున్నది బారెడేసికళ్ళు గర్వంతో నిండి నవ్వుతున్నట్లున్నై.

ఈ మహాసభకోసం ప్రత్యేకించి కొత్తదుస్తులు ధరించి వుంది. మాధీవంటి అందగత్తెను చూడటానికి సోన్యాకు సిగ్గువేసింది. తన దాస్యం గుర్తుకు వచ్చింది. దిగులువేసింది. చట్టూ తల తిప్పి చూశాడు వార్లీలందరూ కిక్కురుమనకుండా ఉపన్యాసాలను శ్రద్ధతో వింటున్నారు.

సోన్యా ఆశ్చర్యచకితుడయ్యాడు. ఎందుకంటే, 'కులభ్రష్టులైన' వార్లీలు- సాహుకారులు చెరచిన వార్లీ స్త్రీల కడుపునపుట్టినవాళ్ళు - కూడా ఇతరులతో సరిసమానంగా ఆసీనులైవున్నారు. వాళ్ళలో ఒకడైన "దాజీ" దాపులోనే వున్నాడు. అతనిని పలకరించి మాట్లాడుదామనుకొనేలోపల, ఉపన్యాసకుడి నోటినుండి తనచెవులమీద పడుతున్నమాటలు సోన్యాను కదల్చివేశాయి. మనస్సుఘూర్ణిల్లసాగింది. ఏమంటే, ఆ మాటలు అమ్ములవలె హృదయానికి సూటిగాపోయి నాటుకున్నాయి.

"పెళ్ళి-బానిసీడుగా సాహుకారుగారి యింటిలో వార్లీ ఎవ్వడున్నా బ్రతికినన్నినాళ్ళూ పడివుండాలని చట్టం ఏమీ లేదు."

సభ అయిపోయింది. కాని సోన్యా మనసు మనసులోలేదు. అవే మాటలు తిరిగి తిరిగి వినవస్తున్నై.

దేనినీ ప్రత్యేకించి చూడకుండా, సోన్యా తిరగసాగాడు. ఇంతలో కుషా వెనకనుండి వస్తూ, వీపుతట్టి, "ఎట్లావున్నావోయ్! సోన్యా? కులాసాగా వుంటున్నావా?", అని పరామర్శచేశాడు. సోన్యా తిరిగిచూశాడు. తన వైపే చూస్తూ మాధీ కూడ చిరునవ్వుతో సాక్షాత్కరించింది. ఆ చిరునవ్వులో అతనికి ఎంతో యిష్టమూ, జాలీ, గొప్ప మనసూ కనుపించాయి.

మరికొద్ది సేపట్లో సోన్యా, కుషా, మాధీ, దాజీ నలుగురూ కలసి తార్లిందే గ్రామానికి పోతున్నారు.


అప్పటికే సోన్యా కళ్ళలో మాధీ రూపం నిండిపోయింది. మరి, చెవులలో "పెళ్ళి - బానిసీడుగా సాహుకారు యింటిలో వార్లీ ఎప్పుడున్నా బ్రతికినన్నినాళ్ళూ పడివుండాలని చట్టంఏమీలేదు." అనే మాటలు రింగుమని మోగసాగాయి. కుషా ఒక్కడు తప్ప తక్కినవారందరూ మాట-మంతీ మాని నడక సాగిస్తున్నారు.

"పెళ్ళి - బానిసీళ్ళనందరికి స్వేచ్ఛకలిగించేందుకు మేము ఉద్యమమొకదానిని మొదలుపెట్టబోతున్నాం. సిద్ధంగా వుండేం?" అంటున్నాడు కుషా. సోన్యాకు సంతోషమయింది. "మీ పాడాకు రానా నేను?". అని అడిగాడు. "ఓ! తప్పక రా", అన్నది మాధీ. కుషా తిరిగి మాట్లాడేలోపల, సోన్యాకు మరీ సంతోషమయింది. కుషా వాళ్ళ పాడాలో స్వతంత్ర వార్లీగా వుండిపోవడం కంటే కోరదగింది ఏముంది? మాధీ వుంటుంది. అక్కడే వుండి కష్టించి పొట్టబోసుకోవచ్చు. ఈ రకంగా ఆలోచన చేస్తూ నడువసాగాడు.

మరికొంతదూరం పోయేసరికి, బాట చీలిపోతుంది. దాజీ, సోన్యాలు తార్లిందే వైపు పోయారు. కుషా, మాధీలు తమ పాడాకేసి పోయారు. వాళ్ళనుంచి విడిపోతుంటే సోన్యా మనస్సు బాధపడింది.

కుషా కనుచూపు దాటిపోయాడో లేదో, దాజీ. "ఏయ్ సోన్యా! కుషా మాటలు నమ్మకు" అన్నాడు.

"ఏం? ఎందుకని నమ్మకూడదు?"



"మాధీని పెళ్ళి చేసుకుంటానన్నాను, కాని కుషా ఒప్పుకోలేదు ?"

దాజీ మాటలు సోన్యాకు రుచించలేదు.

నాటినుండి సోన్యా, స్వేచ్ఛకొరకు, మాధీవంటి రూపవతియైన భార్యకొరకు, సౌఖ్యం కొరకు, రేయింబవళ్ళు అలమటిస్తూ, కలలు కనసాగాడు కాని...

కాని షావుకారుచేత బడితే, మరి తన ప్రాణాలు దక్కవు, తనతండ్రిని చంపాడుకాదూ? చంపినా షావుకారును ఏం చంపావని అడిగే వాడే లేడు. సోన్యా ఏం చేయగలడు? నేలమీద పడు కొని, గట్టిగా కళ్ళు మూసుకొన్నాడు. షాహుకారు యింట తాను బతికే బతుకుగురించి ఆలోచించాడు. కష్టించి కష్టించి, చివరకు యిక్కడ చనిపోవడం తప్ప ముక్తి లేదేమో. కుషావాళ్ళ పాడాకుపోయి, వార్లీ ఉద్యమంలో చేరితేనో? నిజంగా మాధీ సంతోషిస్తుంది. భయమెందుకు? మాధీకి భయమే లేదు.

రాత్రి శరవేగాన పురోగమిస్తున్నది. తోటచుట్టూ షాహుకారుగారి వేటకుక్క పరుగులుతీస్తూ, అప్పు డప్పుడు సోన్యా గుడిసెలోకి తొంగి చూస్తున్నది.

"నిన్ను బానిసగా వుంచగల చట్టమేమీలేదు." చెవులలో రింగుమని వినిపిస్తున్నది. అందమైన మాధీకళ్ళు కనిపిస్తున్నవి. చెదిరిన ఆలోచనలు, పూర్వంలేని ఆలోచనలు, మనసులో అల లలలుగా ఎగిసెగిసి పడుతున్నై. మూడు తరాల దాస్యంమీద నిలిచిన దాస్య స్తంభం క్రక్కదలి పోతున్నది. నిస్సహాయత అణగారిపోతున్నది.

సోన్యా చెవులు రిక్కించి ఆలకించాడు. పఠాన్ కావలావాడు గుర్రుపెడుతున్నాడు. ఇప్పుడప్పుడే తెల్లవారదు. ఇప్పుడెవరూ మేల్కొని వుండరు. ఏదో ఒకటి చేయాలనే కోరిక అతిశయించింది. చీకటిలో చేతులు బారచాపి, పిడికిలి బిగించాడు. షాహుకారుగారికి మూడు తరాలు కట్టెలుకొట్టిన గొడ్డలి చేబుచ్చుకొన్నాడు. లేచి నిలుచున్నాడు. పఠాన్ మేల్కొంటే, వాడితల వెయ్యివక్కలయ్యే టట్లు పగలగొట్టాలనుకొన్నాడు. బయటికివచ్చాడు. పఠాన్ తలగడ దగ్గర నిలుచున్నాడు. కాపలావాడు గుర్రు పెడుతున్నాడు.

బతికి బయట పడినట్లయింది. అమ్మయ్య అన్నట్లు నిట్టూర్చాడు. కుక్క లేదు. భయంలేదని పించింది. కుషావాళ్ళ పాడాకేసి పోసాగాడు. భుజాన బ్రహ్మాండమైన గొడ్డలి వేసుకొని, ఠీవిగా తలెత్తి పోయాడు. తనను నిర్బంధించగల శక్తి ఏదీ లేదన్న ధీమాతో నడిచాడు.

కుషావాళ్ళ పాడా చేరాడు. మాధీ ఎంతో సంతోషించింది. మరొక వారానికి, భూకంపం కారణమైనట్లు, వార్లీ సీమ యావత్తూ ప్రకంపించి పోసాగింది. జట్లుజట్లుగా పోయి, వార్లీలు పెళ్ళి-బానిసలను విడిపిస్తున్నారు. ఒక జట్టుకు సోన్యా నాయకుడు. తాలూకా మొత్తం తిరిగాడు. భుజాల మీద గొడ్డలి వేసుకొని, చిట్టడవులన్నీ చుట్టి, బానిస లకు ముక్తి ప్రసాదించ సాగినాడు.

షావుకార్లందరూ, వారికి మద్దతుగా స్వజన విద్రోహులూ, కపటులూ అయిన దాజీవంటి వార్లీలూ, కలిసి, ఏదో ఒక విధంగా సోన్యాను కడతేర్చవలెనని శక్తికొద్దీ పాటుపడ్డారు. దిక్కు మొక్కు లేక ఒకమూల పడివుండిన సోన్యా వంటి వారిలో యింత దీక్షాజ్వాల ఎట్లా రగిలిందో వారు బోధపరచుకోలేక పోయారు.

వార్లీ సీమలో ఎండ మండిపోతున్నది. గాలికి ఎర్రదుమ్ము లేచిపోతున్నది. గాలి వీపు నెక్కు తున్నట్టుంది. సోన్యా తాల్రిండే గ్రామం చేరగానే పెద్ద గల్లంతు జరిగింది. సాహుకార్ల యిళ్ళలో దూరి, సోన్యా పెళ్ళి-బానిసీళ్ళనందరినీ బయటికి వచ్చేయమని వుద్బోధించాడు. ప్రతియింటినుంచీ పెళ్ళి-బానిసలు బయటపడి వచ్చేశారు. తమ సహ చరులలో కలిసిపోయారు.

తాల్రిండేలోని పెళ్ళి-బానిసీళ్ళ కందరికీ సోన్యా దాస్య విముక్తి ప్రసాదించాడు. చిట్టచివరకు మానిక్జీ యింటి వాకిట నిలచి, భుజాన గొడ్డలివేసు కొని, సంతోషాతిశయంతో బిగ్గరగా పొలికేక పెట్టాడు. అతని మనస్సు తృప్తిచెందింది. దాజీ వద్దకు పోయాడు కాని దాజీ బయటికి రాలేదు. సాహుకార్లందరూ సోన్యాను మనిఅయ్యేలాచూశారు. ద్వేషజ్వాలలు వాళ్ళ హృదయాలను మండిస్తున్నై.

సోన్యా పగటిపూటల చుట్టుపక్క వూళ్ళకు పోయి, రాత్రి పొద్దుపోయేవేళకు పాడా చేరు కుంటాడు. ఎదురుచూపులతో మాధీ కూర్చుని వుంటుంది. అతను తిరిగి వచ్చినతర్వాత, ఉత్సాహం రెక్కొనే మాటలంటుంది.


ఒకనెల గడచింది. వార్లీ తెగయావత్తూ ఏక తాటిమీద నిలిచి, శతాబ్దాల తరబడి సాగుతున్న అక్రమాలను ఎదిరించి పోట్లాడుతున్నది. సాహు కార్ల బతుకు రచ్చలపాలయింది. వార్లీలపై సావు కార్లు చేస్తున్న పీడన కొంచెం తగ్గింది. వాళ్లు కాళ్ళ బేరాలకు రాక తప్పలేదు. జీతాలు హెచ్చిం చారు.

కాని యీ కొత్త చట్టమంటే మానిక్జీ అగ్గివలె మండిపడ్డాడు. కోపం తీవ్రతరమయింది. తన గుండెను తానే నమలి తినసాగినట్లయింది. వార్లీల తిరుగుబాటునూ, సోన్యా నాయకత్వాన్నీ అతను సహించలేకపోయాడు.

రెండు తరాలవాళ్లు తన తన్నులనూ, తావు లనూ ఆహ్వానించగా, తన యింట కష్టించి తిని చావగాలేంది, యీ కుర్రవెధవ ఎంత మొనగా డయ్యాడు? వీడా తన కెదురు తిరిగే మగరాయుడు? సాహుకారు కోపోన్మత్తుడై పోయాడు. సోన్యా తన పక్కలో బల్లెమయ్యాడు కనుక హతమార్చక తప్ప దనుకొన్నాడు. దాజీని చేరబిలిచి కుట్రపన్నాడు.

పొద్దుకుంకబోతుంది. బంగారుకాంతి నేలకు మెరుగుపెట్టుతున్నది. పడుచుగాలి సవిలాసంగా వీస్తున్నది. కుషావాళ్ళ పాడాలో వార్లీలు పనిలో మునిగి తేలుతున్నారు. దాపులో పసిపిల్లలు ఆడు కొంటున్నారు. సోన్యా అప్పుడే వచ్చి వున్నాడు. మాధీ సంతోషంగా వుంది. పగలంతా తనను బాధించిన చింత అంతరించింది. కుషాకూడ వచ్చాడు. ముగురూ తింగితిన్నారు. ఇంతలో దూరంలో ఎవరో ఏదో చాటింపు వేస్తున్నట్లు విని పించింది. కుషా, మాధీ, సోన్యా, మిగతా వార్లీలూ విందామని వాకిలి దగ్గరకు వచ్చారు. పక్కనున్న పాడాలో యీ చాటింపు వేస్తున్నారు: "ఈవేళ రాత్రికి తాల్రిండే గ్రామంలో వార్లీల సభ జరుగు తుందో హోయ్! సాహుకారుగారి గూండాలు సభను భగ్నంచేయ చూస్తున్నారో హోయ్! కాబట్టి వార్లీ అందరూ ఆయుధాలు పట్టకొనివచ్చి సభ జరిగేలా చూడవలసిందో హోయ్!"

చాటింపువేసిన వారెవరో, సరిగా ఎక్కడ నుండి వినవస్తున్నదో, ఎవరూ అంతుపట్టలేక పోయారు. దానిగురించి ఎవరూ అనుమాన పడ లేదుకూడ. కుషా ఒక్కడే కాస్త సందేహించాడు. కాని తాను చేయగలిగిందేమీ లేదు. వార్లీలందరూ తాల్రిండే గ్రామానికి బయలు దేరారు. సరికొద్ది



పేపటిలో వేలాటి మంది తాంత్రిండే చేరుకున్నారు. కుషా,సోన్యాలుకూడా వెళ్ళారు. వచ్చీరావడంతోటే కుషా, చాటింపు వేసిన వారెవరైనదీ కనుక్కొందామని ప్రయత్నించాడు. కాని విఫలుడయ్యాడు.

రాత్రి పన్నెండు గంటలవుతుంది. ఇంతలో మోటారుబళ్ళ హోర్పాటం చేసుకుంటూ వస్తున్న ధ్వని వినిపించింది. వెంటనే వేలాది మంది వార్లీలూ లేచి నిలుచున్నారు. బాటను అడ్డిపేశారు. సోన్యా ముందుకువచ్చి 'ఎవరక్కడ ?" అన్నాడు.

"పోలీసులు." అని ముందునుంచి జవాబు వచ్చింది.

చేత లాంతరుతో, ఒక ఆఫీసరువచ్చి, "ఈవేళ రాత్రి సేట్ మానిక్జీ యింటిమీద దాడి జరగబోతున్నదని టెలిగ్రాం అందింది. మే మక్కడికి పోతో తున్నాం. మీరు సభ జరుపుకొని, కుదురుగా వెళ్ళిపొండి". అన్నాడు.

సరిగ్గా ఆ సమయానికి, "వీళ్ళే, వీళ్ళే సావుకారిగారి గూండాలు, చావగొట్టండి" అని దాజీ అరచి చెప్పాడు.

"కొట్టండి! కొట్టండి!" అనే కేక ప్రతిచోటు నుంచి వెల్వడింది. గోల గోలయింది - తుపాకులు నిప్పులు కక్కసాగినై! అమ్ములు ఎటుపడితే అటు ఎగిరి వస్తున్నై.

వార్లీలకూ, పోలీసులకూ మానిక్జీ తగవుపెట్టగలిగాడు. మైదానమంతా తుపాకి పేల్పులకు దిద్దరిల్లిపోతున్నది. వార్లీలు వెనుకంజ వేయసాగారు. అమ్ములపొదిలో బాణాల నిలువ అయిపోవచ్చింది. వెనుకకు మళ్ళాడు. ఎటంటేఅటు పారిపోసాగారు. దాజీ కాలికి బుద్ధి చెప్పాడు. పరుగెడుతున్న వారిని నోరువిప్పి దిగ్భ్రమపడి చూస్తూ వుండిపోయాడు సోన్యా. ఇది జరిగిన తీరు. అసలు ఏమి జరిగిందీ అతని కెరుకే లేదు. ఇంతలో ఒక గుండువచ్చి. భుజాన్ని చీల్చుకుని పోయింది. పడిపోయాడు. లేవబోయాడు కాని వశంతప్పింది. ఇంతలో కుషా వచ్చి, లేవనెత్తాడు. అకస్మికంగా చీకటిని చీల్చుకుంటూ వచ్చిందొక బాణం. వెంట్రుక వాసిలో సోన్యాకు బాణపు పోటు తప్పింది. ఇది వచ్చిన దిక్కుకే కుషా ఒక బాణం వదిలిపెట్టాడు. ఎవరో నేలమీద పడిపోతున్న చప్పుడైంది. "అయ్యో, నేను చచ్చిపోతున్నాను." అని ఎవరో మూల్గారు. అది దాజీ గొంతు.

పోరాటం ముగిసింది. సోన్యాను కుషా పాడాకు తీసుకొనివచ్చాడు. ఈ దుర్వార్త ప్రతి వూరికిపాకిపోయింది. వ్యాకులచిత్తంతో మాథీ వాకిట నిలుచుండిపోయింది.

తాంత్రిండేలో ఎవరెవరు చనిపోయారు!-కుషాకు తెలియదు. తన పాడాను ఎప్పుడు, ఏ విధంగా చేరుకోగలిగాడో కూడా సరిగా గుర్తులేదు. మాథీ పిలుపుతోటే అతనికి లోకం తెలిసింది.

మాథీ లాంతరు తెచ్చింది. దాని కాంతిలో, నెత్తుట దోగుతూన్న సోన్యాను చూచింది. గుండె ముడుచుకుపోయింది. కాని మరు క్షణమే అతని గాయాన్ని శుభ్రపరచి కట్టుకట్టసాగింది. కళ్ళు చెమ్మగిల్లినై. మెల్లగా గాయాన్ని తాకింది. సోన్యా లేచికూర్చున్నాడు. అతని అలసటా, అవమానమూ సమసిపోయినై. మాథీ చేతివంక చూశాడు. ఆచేయి అంటేనే అతనికి ఎంతో ఇది మనస్సుపడిన కుర్రతనను తాకింది. ఎంతహాయి! క్షణం నే వు. దానికయేమాత్రమూ పెళ్ళి-బాసినను కానవిపించింది. తాను స్వతంత్రుడు! ఇక మీదట తనఇష్టం తన రాజా!

★

# తెలిసినవిషయం తెలియనివివరం

## షార్టుహాండ్

క్రీ॥పూర్వం॥ 63 వ సంవత్సరం. అది - రోం సామ్రాజ్యం మంచి ఉన్నత దశలో వున్న కాలం. తలియస్ సిజరోవును పదవీ భ్రష్టుని చేయటానికి జూలియస్ సీజరు మొదలైన వారు ప్రయత్నిస్తున్న సమయం. ఆ సమయంలో సిజరోవు కోరికపై అతడి మిత్రుడు థాలియస్ థైరో ఒక విధమైన సంక్షిప్త లేఖనమును కనిపెట్టాడు. ఈనాటి సంక్షిప్త లేఖనవన్నిటికి ఇదీ ఆధారం. సిజరోవ్ దీని మూలంగా రోం ప్రజా ప్రతినిధుల సభలో జరిగే చర్చల నన్నిటినీ రాయటానికి యేర్పాటు చేశాడు.

మొట్టమొదటి సారిగా సంక్షిప్త లేఖకులు రోం ప్రజా ప్రతినిధుల సభలో నియమింపబడ్డారు.

"థైరో" పద్ధతి (ఆర్తోగ్రాఫికల్) అక్షరాల ఆధారంగా చుక్కలను, గీతలను కలిగి వుంది. ఇంగ్లీషులో నేటికీ అమలులోనున్న ఏ.ఇ.ఐ ల్లాంటి అచ్చులను (A. E. I) చుక్కల్లాంటి గుర్తులను వేరు వేరు స్థానాలలో గుర్తు పెట్టుట ద్వారా- అర్థం చేసుకొనే పద్ధతిగానే థైరో పద్ధతికూడ ఆ రోజులలో వుండేది.

రోం సామ్రాజ్యం పతనమై పోయిన తరువాత కూడ థైరో సంక్షిప్త లేఖనం నశించలేదు. క్రీ॥శ॥ 625 లో కూడ ఉపయోగంలో వుంటూ వచ్చింది. ఈ శతాబ్దం మధ్య కాలం నాటికి సంక్షిప్త లేఖనం పద్ధతి ప్రపంచ మంతటా వ్యాపించింది.

బ్రిటిష్ మ్యూజియంలోని క్రీస్తు అనంతరం 972 సం॥ కు చెందిన పత్రాలు ఒక దానిలో సంక్షిప్త లేఖనం కనిపిస్తూ వుంది. 10 వ శతాబ్దంలో పారిస్‌లోని చర్చిలలో ఉపయోగించబడిన పత్రాలలోగూడా ఈ పద్ధతి కనిపిస్తూంది. వాటికన్ భవనంలో కనుగొనబడిన పత్రాలలో సంక్షిప్త లేఖనంతో కూడిన పత్రం చాల ముఖ్యమైనది. అందులో 47 పేజీలు వున్నాయి. అది 11 వ శతాబ్దానికి సంబంధించినది. క్రైస్తవ మతం వ్యాప్తి చెందుతున్నప్పుడు. విస్తారంగా చర్చిలు వేస్తున్న తరువాత గూడ దీనికి మంచి యోగం కలిగింది. క్రైస్తవ మతాధికారుల ఉపన్యాసాలను ఉన్నవి ఉన్నట్లుగా రాయటానికి 'థైరో' సంక్షిప్త లేఖనంకు నూతన జీవితం కల్పించ బడింది.

నేటి నవీన పద్ధతికి బాధ్యత బ్రిటన్‌ది. పిక్టరు బ్రైట్ అనే ఆయన క్రీ॥శ॥ 1588 లో ఒక పద్ధతిని కనిపెట్టాడు. మొదటి ఎలిజబెత్ కాలంలో ఇది ఇంగ్లాండులో అమలుకు వచ్చింది. రాణి కూడ ఎంతో ఆసక్తితో దీన్ని అభ్యసించిందట. దీని తరువాత 'ఆల్ బెట్' అడుగు జాడలలో విలసన్ అనే ఆయన 1602 లో మరో పద్ధతిని కనిపెట్టాడు. 1663 లో థామస్‌కు విలిటన్ అనే ఆయన అక్షరాల ఆధారంపై మరో పద్ధతిని కనిపెట్టాడు. 1767 సం॥ లో జాన్ బైరన్ "యూనివర్సల్ ఇంగ్లీషు షార్టుహాండ్" అనే పుస్తకాన్ని ప్రచురించి, అచ్చులను చుక్కల రూపంలో అర్థం చేసుకొనే పద్ధతిని చేపట్టాడు. ఈ పుస్తకానికి చాలా రేటుపెట్టి అనేక ముద్రణలు తీసుకు వచ్చారు.

1837 సం॥లో తాన్ బిజక్ పిట్‌మన్ సంక్షిప్త లేఖనంలో నూతన మార్పులను చేశాడు. శబ్దం మూలంగా మాటలను గుర్తుపెట్టే పద్ధతిని అమలులోనికి తీసుకు వచ్చింది పిట్‌మన్ పద్ధతే. దీని మూలంగా సంక్షిప్త లేఖనం నిజమైన సంక్షిప్త లేఖనంగాను, వేగంగా రాయటానికి వీలుగా వుండటానికి అవకాశం యేర్పడింది. 'పిట్‌మన్' పద్ధతిని ఆయన సోదరుడు అమెరికాలో అచ్చువేయించి ప్రచారంలో పెట్టాడు.

దీని తరువాత అనేక మంది యీ పద్ధతిలో అనేక మార్పులను చేస్తూ వచ్చారు.

## సాక్షి

ఉత్తమ చికిత్స



ఏకారణముచేతనైనా
దాంపత్య సౌఖ్యం
అనుభవించ
లేనివారు
20 పైసల స్టాంపుతో సంప్రదించండి
సెక్సుస్పెషలిస్టు
డా॥ ఎ. పూర్ణచంద్రరావు
N.D.F.N.F.U(CEYLON) R.A.M.P.
P.W.D. క్వార్టర్సు, గవర్నరుపేట, విజయవాడ-2.